# పేద విద్యార్థులను ఆదుకోవడం హర్షణీయం

నల్గొండ రూరల్, న్యూస్‌టుడే: స్వచ్ఛంద సంస్థలు పేద విద్యార్థులను ఆదుకోవడం హర్షణీయమని డిప్యూటీ డీఈఓ భృగు మహర్షి అన్నారు. నల్గొండ మండలం ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులకు ఎన్ఆర్ఐకి చెందిన స్పందన స్వచ్ఛంద సంస్థ మంగళవారం నోటు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారం ఉచితంగా అందచేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని, లక్ష్యంతో ఇప్పటి నుంచే మంచిగా చదువుకోవాలని ఆకాంక్షించారు. సమావేశంలో సర్పంచి యాదయ్య, ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



బ్యాగులు పంపిణీ చేస్తున్న భృగుమహర్షి